# అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- అనాజ్‌పూర్ గ్రామంలో ప్రజా ఆశీర్వాద సభ
- ఆటా పాటలతో అలరించిన కళాకారులు

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 28 : అభివృద్ధి చేసే వారినే ప్రజలు ఆశీర్వదించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అనాజ్‌పూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో ఎన్నడూ కనిపించని వారు ఎన్నికల సమయంలో వచ్చి ఏదో చెపితే ప్రజలు నమ్మవద్దని కోరారు. ప్రజలను దోసుకొని దాసుకునే వారిని నమ్మి మోసపోవద్దని సూచించారు. గడిచిన పదేండ్ల కాలంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ఎక్కడో ఏర్పాటు చేసే ఫాక్స్‌కాన్ కంపెనీని మన నియోజకవర్గానికి తీసుకొచినట్లు తెలిపారు. కంపెనీ ద్వారా 10 వేల నుంచి 12 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రతిపక్షాల దిమ్మెతిరిగేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉందన్నారు. వచ్చే మార్చి తర్వాత రూ. 400లకు వంట గ్యాస్ ఇస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 93 లక్షల రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్నారు. ఆసరా పింఛన్‌ను రూ. 5016, దివ్యాంగులకు రూ. 6016, అర్హులైన పేద మహిళలకు రూ.3 వేలు ఇస్తుందని తెలిపారు. బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వమే పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని తెలిపారు. ఇప్పటి వరకు అనాజ్‌పూర్ గ్రామానికి చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త కిషన్‌గౌడ్, సీనియర్ నాయకులు జక్క రాంరెడ్డి, సర్పంచ్ కావలి రంగయ్య, ఎంపీటీసీ రాచపాక లావణ్య, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పూజారి చక్రవర్తిగౌడ్, మాజీ సర్పంచ్ సిలివేరు యాదయ్య, నాయకులు గుర్జని వెంకటేశ్‌గౌడ్, కావలి రాములు, తుమ్మలపల్లి భూపాల్‌రెడ్డి, కావలి నర్సింహ, నార్లకొండ జంగమయ్య, మొగుళ్ల జీవన్‌కుమార్‌రెడ్డి, ఇంజమూరి రవీందర్, కావలి శ్రీశైలం, రవీందర్‌గౌడ్, కార్యకర్తలు తదిరతులు పాల్గొన్నారు.


అనాజ్‌పూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి


హాజరైన ప్రజలు


బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## కిషన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలి


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇబ్రహీంపట్నంరూరల్ : అభివృద్ధి ప్రదాత మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని రాయపోల్ ఎంపీటీసీ అచ్చన శ్రీశైలం అన్నారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు డొంకని బాలుగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బల్వంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, అశోక్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణంతో ఆలయాల మూసివేత

చేవెళ్లటౌన్, అక్టోబర్ 28: చంద్ర గ్రహణం సందర్భంగా మండల కేంద్రంలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారికి అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయాన్ని ఉదయం 11 గంటలకు మూసివేశారు.

## 108 లో ఉద్యోగ అవకాశాలు

ఆదిబట్ల, అక్టోబర్ 28 : ఇఎంఆర్ఐ హెర్‌షిఫ్ నందు పైలెట్స్‌గా రంగారెడ్డి జిల్లాలో పని చేయడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ వసంత్, జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ శనివారం తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఒక జిరాక్స్ కాపీ సెట్‌ను హయత్‌నగర్ ఎంపీడీవో ఆఫీస్‌లో 108 కార్యాలయంలో నేరుగా ఇంటర్వ్యూకి హాజరవ్వాలన్నారు. జీఎన్ఎంఏఎన్ఎం, ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీలో ఉత్తీర్ణులైనవారు అర్హులని తెలిపారు. పైలట్ కోసం పదవ తరగతి ఉత్తీర్ణతతో పాటు బ్యాడ్జ్‌లైసెన్స్ ఉండాలని, ఇతర సమాచారం కోసం 9154248992, 8309924615లో సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**KIDNEY STONES**
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**BUSINESS OFFER**
★ ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్‌గా నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.
NT-318050

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## వాహన తనిఖీల్లో రూ.10 లక్షలు స్వాధీనం

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 28: ఎలాంటి పత్రాలు లేకుండా ఇద్దరు రూ.5.27 లక్షలు తరలిస్తుండగా అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అబ్దుల్లాపూర్‌మెట్‌లోని విజయవాడ హైవేపై ఎల్బీనగర్ చింతలకుంటకు చెందిన వ్యక్తి బైక్‌పై రూ.3.92 లక్షలు తరలిస్తున్నాడు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ఆ మొత్తం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మన్మోహన్ తెలిపారు. కర్ణాటకకు చెందిన వ్యక్తి బొలెరో వాహనంలో ఎలాంటి పత్రాలు లేకుండా రూ.1.35 లక్షలు తరలిస్తుండగా పట్టుకున్నట్టు చెప్పారు


పెద్దఅంబర్‌పేట: స్వాధీనం చేసుకున్న సొమ్ముతో సీఐ మన్మోహన్, ఎస్ఐలు కర్ణాకర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి తదితరులు

**వాహన తనిఖీల్లో రూ.5 లక్షలు స్వాధీనం**

ఆదిబట్ల : వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి ఆధారాలు చూపక పోవడంతో శనివారం సాయంత్రం రూ. 5 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని ఆదిబట్ల సీఐ రఘువీర్‌రెడ్డి తెలిపారు. ఆదిబట్ల నుంచి నాదర్‌గుల్ వెళ్లే టాటాఏరో స్పేస్ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఒక వాహనం నుంచి రూ.2 లక్షలు, మరో వాహనం నుంచి రూ 1. 80 లక్షలు, మరో వాహనం నుంచి రూ1. 20 లక్షలు స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐలు కృష్ణయ్య, వెంకటేశ్ సిబ్బంది పాల్గొన్నారు.


ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీ చేస్తున్న పోలీసులు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

షాబాద్, అక్టోబర్ 28: ద్యుత్ మరమ్మతుల దృష్ట్యా పలు గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ నరేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ మరమ్మతులు చేస్తున్నామన్నారు. షాబాద్, నరెడ్లగూడ, చర్లగూడ, అస్పల్లిగూడ, ఎల్గొండగూడ, మిరాపూర్, సంకెపల్లిగూడ, ముద్దెంగూడ గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

## న్యాయ సేవా సంస్థకి వారధిలా ఉండాలి

ఆర్కేపురం, అక్టోబర్ 28: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన ప్యారా లీగల్ వలంటీర్లకు శనివారం శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ప్యారా లీగల్ వలంటీర్లు ప్రజలకు, సమాజంలోని బలహీన వర్గాలకు చెందిన వారికి, సమాన గౌరవంతో జీవించే హక్కు గురించి తెలుసుకునేలా రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా హామీ ఇవ్వాలని తెలిపారు. ప్యారా లీగల్ వలంటీర్లు వివాదాలు, సమస్యలు, సమస్యల స్వభావాన్ని గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా మాట్లాడుతూ.. వలంటీర్లు జిల్లా న్యాయ సేవ సంస్థ, రాష్ట్ర న్యాయ సేవ సంస్థ నుంచి సరైన అధికారంతో జైళ్లు, లాక్-అప్‌లు, సైకియాట్రిక్ హాస్పిటల్స్, చిల్డ్రన్స్ హోమ్‌లు, అబ్జర్వేషన్ హోమ్‌లను సందర్శించాలని తెలిపారు. పీఎల్‌వీలు బాలల హక్కుల ఉల్లంఘనలు, బాల కార్మికులు, తప్పిపోయిన పిల్లలను, బాలికల అక్రమ రవాణాను సమీప న్యాయ సేవల సంస్థలకు లేదా శిశు సంక్షేమ కమిటీకి నివేదించాలన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

మహేశ్వరం, అక్టోబర్ 28: 30న సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీవో నర్సింహులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962